
11

## ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా వృత్తి విద్యా శిక్షణ



# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం । 10 అక్టోబర్ 2025 । ■ 11 పేజీలు

10

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

■ అబ్బ కొడ్కా.. ఎంత పనాయె..?! ■ పెట్టినయ్ పోయినట్టేనా..? ■ ఊరించి ఉసూరుమనిపించె.. ■ స్థానిక పోరు ఇప్పట్లో లేనట్టే..
■ కోర్టు తీర్పుతో అంతా తుస్ ■ ఆశావహుల నిరాశ.. ■ 'లోకల్'లో సర్కార్ చిత్తశుద్ధిపై ఆగ్రహం.. ■ ఇప్పటికే గాడి తప్పిన పాలన..
■ నోటిఫికేషన్ రోజే స్టేపై భిన్నాభిప్రాయాలు ■ తదుపరిత విచారణ 6వారాలకు వాయిదా ■ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ప్రభుత్వం
■ ప్రభుత్వ తీరుపై దుమ్మెత్తి పోస్తున్న ప్రతిపక్షాలు.. ■ ఆందోళనకు దిగిన బీసీ సంఘాలు ■ నేడు బంద్‌కు పిలుపు

# స్థానిక ఎన్నికలకు హైకోర్టు బ్రేక్

"కొండంత రాగం తీసి.... అదేదో పాట పాడినట్టాయే. ఏమిటిక చ్చినట్టు.., ఎందుకచ్చినట్టు. నిమ్మలంగా తిన్నట్టు కాదాయె., నిమ్మలంగా తాగినట్టు కాదాయె. ఇప్పటికే పుట్టెడప్పుల్లో సత్తాంటే మొన్నటికిమొన్న మళ్లా ఎలచ్చన్లు వచ్చెనని, పెట్టకపోతే మల్లెక్కడ ఎన్కవడిపోతమో అని మల్లిన్ని తలుగవెక్తిమి. రిజ ర్వేషన్ అని... కోర్టని... జనాభా లెక్కలని.... అదని, ఇదని ఏదేదో చెప్పి ఆఖరుకు ఆగమాగం అయిపాయె. ఇప్పటికే అయిన ఆల్సెం.. అయ్యే... ఇదేదో తేలేదాకా ఆగితే పోయేదేముండె.." ఇది స్థానిక ఆశావహుల గోడు.... కాదు కాదు.. ఒక రకమైన ఆర్తనాదమే అని చెప్పాలి. రాష్ట్ర చరిత్రలో లిఖించుకో దగ్గదా అన్నట్టుగా ఒకే రోజు నోటిఫికేషన్, అదే రోజు స్టే అంటే స్టే అంతటి చరిత్ర మరే సర్కార్ పీరియడ్‌లో ఉండదేమో అని నిట్టూర్పు విడుస్తున్న దయనీయం. మొత్తానికి నాలుగు వారాల వాయిదా ముచ్చట తెల్వగానే ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్.. అన్నట్టుగా భుజాలు తడుముకుని బతుకుదెరువు పనిలోకి దిగారు అంతా.


3

## గంజాయి పండిస్తే ప్రభుత్వ పథకాలు కట్

గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తున్నామని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అసోద గ్రామంలో భారీ ఎత్తున గంజాయి మొక్కలు పెంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై విష్ణువర్ధన్ దాడులు నిర్వహించారు. ఇందులో గ్రామానికి చెందిన నిందితుడు మెస్రం భుజంగ్ రావ్ పంట చేనులో అంతరపంతగా గంజాయి మొక్కలను పెంచుతుండగా.. వాటిని పట్టుకున్నట్లు తెలిపారు. రూ.16 లక్షల విలువ చేసే 160 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ డ్రామా

బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ రాజకీయ డ్రామా ఆడుతోందని, జీవో నంబర్ 9 హైకోర్టు స్టే ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి కారణమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. ఆదిలాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అని ఆశల పల్లకిలో ఊరేగిస్తున్నారన్నారు.




11

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

### సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. గురువారం జైనూరు మండలం లోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠ శాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు.



# సమాచార హక్కు చట్టంలో పారదర్శకత ప్రామాణికం

## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**మంచిర్యాల, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
సమాచార హక్కు చట్టంలో పారదర్శకత ప్రామాణికమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా హైకోర్టు న్యాయమూర్తి శ్యాంకోషి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సి.వి. ఆనంద్, పి.సి.సి.ఎఫ్. సువర్ణ ఇతర అధికారులతో కలిసి ఆర్.టి.ఐ. వారోత్సవాలు-2025లో భాగంగా సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ వరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అందించాలని, అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. అధికారులు సమాచార చట్టాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ప్రజా సంఘాల సభ్యులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వికసిత్ భారత్ లో సమాచార హక్కు చట్టం కీలకపాత్ర పోషిస్తుందని, అర్జీదారులు కోరిన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి అంశంపై అవగాహన కలిగిన పౌరులు సమాజాభివృద్ధికి పునాది లాంటి వారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రతి భారత పౌరులకు వర్తిస్తుందని, ఈ చట్టాన్ని వినియోగించుకుని సమాచారం తెలుసుకోవడం ద్వారా మాట్లాడడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కల్పించి పూర్తి సమాచారం తెలియజేయడం ద్వారా పారదర్శకమైన ప్రభుత్వ పాలన ప్రజలకు అందుతుందని తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవించాలని తెలిపారు. అనంతరం సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసిన జిల్లాలు, సంబంధిత అధికారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బోథ్ అడవుల్లో చిరుత పులులు

### పులి దాడుల్లో మృతి చెందుతున్న పశువులు

**బోథ్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
బోథ్ అటవీ రేంజ్ పరిధిలో గత నాలుగు రోజుల వ్యవధిలో చిరుత పులి పశువులపై దాడి చేయడంతో రెండు ఆవులు మృతి చెందిన ఘటన నియోజకవర్గంలో చోటుచేసుకుంది. నిగిని అటవీ ప్రాంత సమీపంలో దుర్వ గంగారాంకు చెందిన ఆవు, రేండ్లపల్లి గ్రామానికి చెందిన సదుముకి లక్ష్మణ్‌కు చెందిన ఆవులు మేత మేస్తుండగా చిరుత పులి దాడిలో మృతి చెందాయి. అడవిలో చిరుత పులులు సంచరిస్తుండడంతో అటవీ సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పలు గ్రామాల రైతులు మాట్లాడుతూ.. పంట చేతికి వస్తున్న తరుణంలో చిరుతలు సంచరిస్తుండడంతో వ్యవసాయ పొలాల్లోకి వెళ్లాలంటేనే భయంగా ఉందని, వ్యవసాయ కూలీలు కూడా వెనకడుగు వేస్తున్నారని అటవీ సమీప రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీ విస్తీర్ణం పెరగడంతో పాటు నీరు పుష్కలంగా లభిస్తుండడంతో వన్యప్రాణులకు ఆవాసాలుగా మారాయని పలువురు పేర్కొంటున్నారు. అయితే పులి దాడిలో మృతి చెందిన పశువుల యజమానులకు ప్రభుత్వం తరపున నష్ట పరిహారం వచ్చేలా చూస్తామని అటవీ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అధికారులు అడవిలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అటవీ సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పొలం పనుల కోసం వెళ్లే వారు గుంపులు గుంపులుగా వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు.

# జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లను పకడ్బందీగా నిర్వహించాలి






## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**కడెం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో జరుగుతున్న తొలి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. గురువారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అభ్యర్థులకు సకాలంలో సమాచారం అందించేందుకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ దాఖలు ప్రక్రియలో అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రతి రోజు స్వీకరించిన పత్రాలను భద్రపరచి, సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్లపై రోజు వారీ నివేదికలను కలెక్టరేట్‌కు పంపాలని తెలిపారు. ఈ పరిశీలనలో జెడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీవో విజయలక్ష్మి, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీఓ అరుణతో పాటు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో నిబంధనలను పాటించాలి

## మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి, తాండూర్, బెల్లంపల్లి మండల కేంద్రాలలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం విడుదల చేసిన కార్యచరణ ప్రకారం నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ఎన్నికల సంఘం ఆదేశాలకు లోబడి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లలో లోటుపాట్లకు తావు ఇవ్వకూడదు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో జరుగుతున్న మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆమె, సౌకర్యాలు, హెల్ప్‌డెస్క్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులు ఇచ్చిన వివరాలు తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద నిరంతర పటిష్ఠ పోలీసు బందోబస్తు కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడుతలో తొమ్మిది జెడ్పీటీసీ, 75 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. నామినేషన్లు నేటి నుంచి 11వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడతాయని, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి, అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ తనిఖీలో తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రావు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# పోలీస్ విధులకు ఆటంకం

## ఏడుగురి పై కేసు నమోదు

**బోథ్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు చేసినట్టు గురువారం బోథ్ ఎస్సై శ్రీ సాయి తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే.. బోథ్ మండలంలోని కంటేగామా, నిగినీ గ్రామాలలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30న గుడుంబా విక్రయిస్తున్నారన్న ముందస్తు సమాచారం మేరకు ఎస్సై శ్రీ సాయి సిబ్బందితో కలిసి పలువురి ఇండ్లలో రాత్రి సమయంలో తనిఖీలు నిర్వహించారు. నిగిని గ్రామంలోని ఓ ఇంట్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా.. సంజీవ్ అనే వ్యక్తి పోలీసు విధులకు ఆటంకం కలిగిస్తూ గ్రామస్థులను రెచ్చగొట్టాడు. గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎస్సైని చుట్టు ముట్టి కుడి చేతికి గాయపరిచి, ఓ మహిళా కానిస్టేబుల్ చేతిని పట్టుకున్నారు. మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు సంజీవ్, అంబిదాస్, జగదీష్, బీమా, సింఘియా, గణేష్, చేతన్ లపై కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు. అయితే అలబిదాస్, జగదీష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు.



# ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన

**జన్నారం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని వరద బాధితుల కాలనీతో పాటు తపాలాపూర్ అనుబంధ కొలాంగూడ గ్రామంలో గురువారం పీఎం జన్మాన్ సంచార వైద్యశాల ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు డాక్టర్ ఆదిత్య బాబు ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వివిధ వ్యాధుల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కమలాకర్ పాల్గొన్నారు.




# గంజాయి పండిస్తే ప్రభుత్వ పథకాలు కట్

**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తున్నామని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అసోద గ్రామంలో భారీ ఎత్తున గంజాయి మొక్కలు పెంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై విష్ణువర్ధన్ ప్రత్యేక బృందంతో దాడులు నిర్వహించారు. ఇందులో గ్రామానికి చెందిన నిందితుడు మెస్రం భుజంగ్ రావ్ పంట చేనులో అంతరపంతగా గంజాయి మొక్కలను పెంచుతుండగా.. వాటిని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు రూ.16 లక్షల విలువ చేసే 160 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని, నిందితున్ని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గంజాయి పండిస్తున్న వారిపై కేసు నమోదు చేసి వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా



నివేదికలు పంపనున్నట్లు డీఎస్పీ తెలిపారు. గంజాయి పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన సీఐ ఫణిధర్, ఎస్సై విష్ణువర్ధన్, సిబ్బంది మంగల్ సింగ్, విటల్, సురేష్ లను ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు డీఎస్పీ జీవన్ రెడ్డి.



# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**జన్నారం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్‌లోని బస్ భవాన్ ముట్టడికి వెళ్తున్న జన్నారం బీఆర్ఎస్ నాయకులను బుధవారం ఉదయం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ మాజీ మండల వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్ మాట్లాడుతూ.. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు అన్నారు. గతంలో ఎన్నో అరెస్టుల ద్వారానే తెలంగాణ సిద్ధించిందన్నారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాగుల శంకర్ బాలసాని శ్రీనివాస్ రాకేష్, లక్ష్మణ్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

## సబ్ కలెక్టర్ మనోజ్

**తాండూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాలను గురువారం సబ్ కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రిపోర్టుపై ఆరా తీశారు. విధుల్లో ఉద్యోగులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తహసిల్దార్ జ్యోత్స్న, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# ముందు జాగ్రత్తతో ముప్పుతప్పుతుంది

## డిప్యూటీ పారామెడికల్ అధికారి వామన్ రావు

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

కుష్టు వ్యాధిని దాచుకుంటే ముప్పు కలుగుతుందని డిప్యూటీ పారా మెడికల్ అధికారి వామన్ రావు అన్నారు. మండలంలోని గిరిజాయి గ్రామంలో గురువారం కుష్టు వ్యాధి అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు చేశారు. ఇందులో భాగంగా ఇద్దరికి కుష్టు వ్యాధి సోకినట్లు నిర్ధారణ చేసి మందులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ .. కుష్టు వ్యాధిని ఎండిటి చికిత్సతో ఏ దశలోనైనా నయం చేయవచ్చని తెలిపారు. ప్రజలు ఈ వ్యాధి పట్ల భయాన్ని వీడి అనుమానిత లక్షణాలు ఉన్నట్లయితే ఆశా కార్యకర్తలు గాని సమీపంలోని వైద్య సిబ్బందిని గాని సంప్రదించాలని సూచించారు. ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే ఎలాంటి అంగవైకల్యం కలగదనిసూచించారు పేర్కొన్నారు. వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలని ఆశా కార్యకర్తకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో



నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆశా కార్యకర్తలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ రమేష్, హెచ్ఈఓ సూర్య ప్రకాష్, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఆశా కార్యకర్త సునీత పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



**మందమర్రి, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల మీ సేవ కేంద్రం నిర్వాహకులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీ నాయకులు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్లు కోరారు. గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల మీ సేవ కేంద్రాన్ని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా మీ సేవ కేంద్రం పరిధిలో ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన అఖిలపక్ష పార్టీ నాయకులు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్లు మీ సేవ కేంద్రం సిబ్బంది పనితీరుపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ, పట్టణ ప్రాంత ప్రజలకు పౌర సౌకర్యాల సేవలు నిమిత్తం మీసేవ కేంద్రానికి వస్తున్న విద్యార్థులను, యువకులను, వృద్ధులను అవహేళన చేస్తూ, ప్రజలతో దురుసుగా వ్యవహరిస్తూ, ప్రజలకు తెలియని విషయాల గురించి సలహాలు సూచనలు ఇవ్వకపోగా, వారిని బెదిరిస్తూ, సమయపాలన పాటించ కుండా మీసేవ కేంద్రం మేనేజర్ ఉపేందర్, ఇంచార్జ్ జనార్దన్ లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సతీష్ సానుకూలంగా స్పందించి, విచారణ నిర్వహించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇక కార్యక్రమంలో పట్టణ అఖిల పక్ష పార్టీల నాయకులు, యువ నాయకులు ఆకారం రమేష్, బండి శంకర్, దినేష్, శేఖర్, బండారి రాజేశం, కత్తి రమేష్, మాయ రమేష్, సీపెల్లి సాగర్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, ఎండి జావిద్ ఖాన్, క్రాంతి, రాజులు పాల్గొన్నారు.



## మక్క కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**లోకేశ్వరం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)** మండలంలోని ఆయా గ్రామాలను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు మక్క కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు మద్దత్తు ధర 2400 అందించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు దళారులకు 1500,1600 అమ్మి మోసపోతున్నారని. ఇప్పటికే రైతు భరోసా రాక,రుణ మాఫీ లేక రైతులు కష్టాల్లో ఉన్నారని రైతులకు న్యాయం చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ అన్నారు అయన వెంట బిఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ప్రశాంత్, సందీప్, అనిల్, వేణు పటేల్, దండే రమేష్, ప్రవీణ్, సర్దార్ భోజరెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా ప్రథమ వర్ధంతి

**నిర్మల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)** నిర్మల్ టాటా ఇన్సూరెన్స్ సిబ్బంది వారి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో రతన్ టాటా ప్రథమ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సాగర్ కాలనీలో గాల డవ్ వృద్ధాశ్రమంలోని వయోవృద్ధులకు చద్దర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టాటా ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.




## స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేయడం అభినందనీయం



**నిర్మల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రభుత్వము జయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను పునరుద్ధరించటం పట్ల నిర్మల్ జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్నని మర్యాదపూర్వకంగా కలిసి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లోని నిబంధనల గురించి చర్చించడం జరిగింది. జిల్లా కౌన్సిల్ కు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉంటారు. కాబట్టి వారి సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేయించాలని కోరడం జరిగింది. నిర్మల్ జిల్లాలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ యొక్క శాశ్వత సభ్యత్వ సంఘాలు రొటేషన్ పద్ధతిలో సభ్యత్వాన్ని కలిగి ఉంది. అధికారిక కార్యక్రమాలకు, జిల్లా విద్యా వ్యవస్థకు సంబంధించిన ముఖ్యమైన విషయాలను చర్చించే సందర్భంలో ఈ సంఘాలు మాత్రమే పాల్గొంటాయి. డీఈఓను కలిసిన వారిలో అధ్యక్షులు నరేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి బి.వి. రమణారావు, భూమన్న యాదవ్ ప్రధాన కార్యదర్శి జె. లక్ష్మణ్, దాసరి శంకర్, ప్రధాన కార్యదర్శి పెంట్ అశోక్, దేవేందర్, ప్రధాన కార్యదర్శి గడ్డ భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ డ్రామా



**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)** బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ రాజకీయ డ్రామా ఆడుతోందని, జీవో నంబర్ 9 హైకోర్టు స్టే ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి కారణమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. ఆదిలాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అని ఆశల పల్లకిలో ఊరేగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ చేతగానితనాన్ని వేరే పార్టీల మీదకు నెట్టడానికి ప్రయత్నిస్తుందని, న్యాయ పరమైన చిక్కులు వస్తాయని ముందే చెప్పామని గుర్తు చేశారు. రాజకీయ లబ్ధి కోసం బీసీలను పావుగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని, ఏమి కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని, అప్పటివరకు బీసీల పక్షాన తాము పోరాడుతామని వెల్లడించారు.



## టెన్త్ వెబ్‌సైట్‌లో సరి చేసుకోవాలి

**నిర్మల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)** యుడైస్ ప్లస్ లోని పదవ తరగతి విద్యార్థుల వివరాలు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలంగాణ వెబ్‌సైట్‌లో ఉంచడం జరిగిందని వాటిని సరి చేసుకోవాలని నిర్మల్ డీఈవో భోజన్న కోరారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ ఎస్ఎస్సి ఐడి, పాస్వర్డ్ ద్వారా వెబ్సైట్లో లాగిన్ కావాలని సూచించారు. వెబ్‌సైట్‌లో గల వివరాలను హెచ్ఎంలు తమ పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్ ప్రకారం సరి చూసుకోవాలని తెలిపారు. ఏవైనా తప్పులుంటే వాటిని యుడైస్ ప్లస్‌లో అప్డేట్ చేసుకోవాలని సూచించారు. తదనంతరం దీని ప్రకారమే మార్చ్ 2026లో జరగబోయే పదవ తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల నామినల్ రోల్ తయారు చేయబడునని పేర్కొన్నారు.

## కోలిండియా పోటీల్లో సింగరేణి ఖ్యాతిని చాటాలి

**మందమర్రి, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)** సింగరేణి క్రీడాకారులు కోలిండియా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి సింగరేణి ఖ్యాతిని చాటాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ ఎం కార్తీక్ లు కోరారు. ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 21 వార్షిక క్రీడల్లో భాగంగా పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నిర్వహించిన డిపార్ట్మెంటల్ వాలీబాల్ పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పని చేస్తున్న యువ ఉద్యోగు లను, క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని తెలిపారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారవుతా రన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.



## కాసిపేటలో జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల పర్వం ప్రారంభం

**కాసిపేట, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలువురు నామినేషన్ పత్రాలను తీసుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాలను వేర్వేరుగా ఏర్పాటు చేశారు. ఎన్నికల విధుల్లో జడ్పీటీసీ ఎన్నికల అధికారి పురుషోత్తం నాయక్, ఎంపీడీవో సత్యనా రాయణ సింగ్, ఎంపీటీసీ ఎన్నికల అధికారులుగా రాథోడ్ రమేష్, సాంబమూర్తి, ఎంపీవో శేఖ్ సప్దర్ అలీ, మండల పరిషత్ సూపరింటెండెంట్ అల్లూరి లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ, ఏఆ ర్వోలు తణుకు నాగేశ్వర్ రావు, ఎన్ లచ్చన్న, రాజేశం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ మేరకు ఎన్ని కల బందోబస్తును మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, కాసిపేట, దేవాపూర్ ఎస్సైలు ఆంజనేయులు, గంగారాం పర్యవేక్షించారు.



# ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వేపై శిక్షణ కార్యక్రమం

నిర్మల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)
జిల్లాలో లింఫాటిక్ ఫైలేరియా వ్యాధిని నియంత్రించడానికి, నివారించడానికి ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వేపై గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వైద్యాధికారులకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌కు ఆరోగ్య పర్యవేక్షకులకు మహిళా ఆరోగ్య సహాయకులకు ఆశా కార్యకర్తలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ జిల్లాలో లింఫోటిక్ ఫైలేరియా వ్యాధి ప్రసరణను తెలుసుకునేందుకు ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వేపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. సర్వే అనంతరం ఫైలేరియా వ్యాధి వ్యాప్తి తగ్గిందా లేదా అన్నది తెలుస్తుందని, తద్వారా మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందా లేదా అన్నది తెలుస్తుందని తెలియజేశారు. ఎంపిక చేయబడిన గ్రామాలలో 20 సంవత్సరాల పైబడిన ప్రజలకు ఫైలేరియా పరీక్ష స్ట్రిప్ ద్వారా రక్తాన్ని పరీక్షించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహణాధికారి డాక్టర్ ప్రత్యూష డాక్టర్ ఆశిష్ రెడ్డి, డాక్టర్ రాజా రమేష్, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్ జిల్లాలోని వైద్యాధికారులు ఆరోగ్య పర్యవేక్షక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## 3.98 క్వింటాళ్ల రేషన్ బియ్యం దుర్వినియోగం

ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)
రేషన్ బియ్యం దుర్వినియోగానికి పాల్పడిన డీలర్ పై కేసు నమోదు చేసినట్లు ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ రాజ్ కుమార్ తెలిపారు. గురువారం సిర్పూర్ టి మండలం లోని పారిగాం గ్రామంలో 2410016 నెంబర్ గల రేషన్ షాపును ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. 3.98 క్వింటాళ్ల రేషన్ కార్డు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. బియ్యం దుర్వినియోగానికి పాల్పడిన రేషన్ డీలర్ పై 6ఏ కింద కేసు నమోదు చేసి.. 2410016 నెంబర్ గల షాపు తాత్కాలిక నిర్వహణకు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



బెజ్జూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)
బెజ్జూర్ మండలంలోని సోమిని గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెరాస ముఖ్యకార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల్లో కుశ్నపల్లి ఎంపిటీసీ సభ్యులుగా తెరాస బలపరిచిన మాజీ ఎంపీటీసీ లంగారి శ్రీనివాస్‌ని అధ్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్క కార్యకర్త కూడా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలను బలంగా తీసుకెళ్లి అభ్యర్థి గెలుపుకై అందరు ఏకమవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుశ్నపల్లి తాజా మాజీ ఎంపీటీసీ ఆత్రం సాయి, సుష్మీర్ మాజీ సర్పంచ్ శంకర్, అమీరుద్దీన్, చెంద్రశేఖర్, అనిల్, శ్రీనివాస్, సీతారామ్,మల్లాజీ, అశోక్, గణేష్, పురుషోత్తం, అక్కంతారావు,చెంద్రయ్య మరియు తెరాస నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ నివాస ధ్రువపత్రాలు సృష్టించిన నలుగురిపై కేసు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)
ఇంద్రవెల్లి మండలం ముత్నూరులో నివాసం ఉంటున్నట్లు నకిలీ ధ్రువపత్రం పొందిన వ్యక్తితో పాటు అతడికి సహకరించిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. వివరాలిలా... హరియాణా రాష్ట్రానికి చెందిన బాలవాన్ అతని తండ్రి మహేందర్‌సింగ్ ముత్నూరులో ఓ ఇంటిని కొనుగోలు చేసి నివాసం ఉంటున్నట్లు పంచాయతీ రికార్డుల్లో నమోదు చేశారు. దీనికి ఇద్దరు గ్రామస్థుల సాక్ష్యంతో మండల రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మణ్ ధ్రువీకరించడంతో మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి నివాస ధ్రువీకరణ పత్రం జారీ అయింది. దీనిపై ఎస్పీ హెడాకానిస్టేబుల్ పుట్టపాక స్వామి పూర్తిస్థాయిలో విచారణ చేయడంతో విషయం బయటపడింది. బాలవాన్, ఎంఆర్ఐ లక్ష్మణ్, ముత్నూర్ గ్రామానికి చెందిన తుంరం మారుతి, పిప్పల్వార్ సంతోష్ పై కేసు నమోదు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏటా భర్తీచేసే ఆర్మీ ఉద్యోగాలను సాధించేందుకు కొందరు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి, ఇచ్చోడ మండలాలను ఎంపిక చేసుకొని ఇక్కడి వారితో కుమ్మక్కై నకిలీ నివాస ధ్రువపత్రాలను పొందుతున్నారు. ఇప్పటికే ఇంద్రవెల్లి, ఇచ్చోడ పోలీసుస్టేషన్లలో ఇలాంటి కేసులు ఉన్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో చర్చలు జరుగుతున్నాయి.

## బిఆర్ఎస్‌లో చేరిన వాగ్ధారి, మాదాపూర్ గ్రామస్తులు



నేరడిగొండ, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)
బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. కేసీఆర్ పాలనతోనే అభివృద్ధి సాధ్యమని భావించిన ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని వాగ్ధారి, మాదాపూర్ గ్రామస్తులు ఏకతాటిపై నిలబడి మూకుమ్మడిగా బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుంద న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి చేసే పార్టీతోనే గ్రామాలు ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమ్రం భీం పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

నార్నూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)
ఆదివాసీ హక్కులకై నైజాం సర్కారుతో పోరాడిన యోధుడు కుమ్రం భీంను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు ఆడ శ్రీరామ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం గుండాల గ్రామంలో కుమ్రం భీం 85వ వర్ధంతిని నిర్వహించారు. కుమ్రం భీం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందు కెళ్లాలన్నారు. ఆదివాసులు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తీరం మాల్కుపటేల్, ఆత్రం భీం రావు, కుమ్రం భీం రావు, ఆనంద్ రావు,సలాం రాజు, కోట్నాక్ లచ్చు, సలాం చంపత్ రావు, మడావి జంగు, హన్మంతరావు తదితరులున్నారు.



## కాంగ్రెస్ పాలనంతా అయోమయం

### బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



కాగజ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనంతా అయోమయంగా ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలో గందరగోళం నెలకొంది అని ఆయన ధ్వజమెత్తారు. ఇందుకు సిర్పూర్ తాలుకా సార్సాల గ్రామంలోని పరిస్థితే నిదర్శనమని ఆర్ఎస్పీ చెప్పుకొచ్చారు. సిర్పూర్ తాలూకా సార్సాలలో జుమిడి మీనా, రత్నం సౌజన్య, గుబుడే అనూష, గుబడే శేఖర్ అనే నలుగురు వ్యక్తులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయి. వీల్లు ఇల్లు కట్టుకోడానికి ముగ్గు పోద్దామని వెళ్తే, అటవీ అధికారులు వచ్చి అడ్డుకుంటున్నారు. ఇది అటవీ భూమి ఇల్లు కట్టుకోడానికి అవకాశం లేదంటున్నారు. ఈ వ్యక్తులేమో గత 50 ఏళ్ల నుండి ఇక్కడే నివసిస్తున్నారు.. ఇల్లు పన్ను, కరెంట్ బిల్లు కడుతున్నారు. ఉన్న ఇంటి స్థలంలోనే కొత్తగా ముగ్గు పోద్దామంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ కమిటీలు వేసి వీల్లను లబ్ధిదారులుగా గుర్తించి ఇండ్లు ఇస్తారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖనేమో లేదు లేదు అది అటవీ ప్రాంతం అక్కడ ఇల్లు కట్టద్దు అంటరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేమో ఆయన ఫోటోతో సహా ఇల్లు కట్టుకోండి అని లెటర్లు పంపిస్తరు. పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కనేమో ప్రజల నుండి ఇంటి పన్ను వసూలు చేస్తరు అని ఆర్ఎస్పీ గుర్తు చేశారు. మరి ఇపుడు ఆ కుటుంబాలు ఏం చేయాలి.? ఉన్న ఇండ్లు ఖాళీ చేసి కొత్త ఇండ్లకు ముగ్గు పోద్దామంటే ఉన్న ఇల్లు పోయింది. ఇపుడు ఎటు పోవాలి,ఎక్కడ నివసించాలి? దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? జిల్లా కలెక్టర్ నీ చేతుల్లో ఏం లేదు అంటరు , జిల్లా అటవీ అధికారి ఇది మా చట్టం అంటరు. మరి పేద ప్రజలకు హక్కులు చట్టాలు లేవా? కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిని మోసం చేయాలని చూస్తుంది.? రేవంత్ రెడ్డి గారు ఇదేనా ప్రజాపాలన? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

# అధికారుల నిర్లక్ష్యంతో మునిగిన పంట పొలాలు

### న్యాయం చేయాలని రైతు ఆవేదన



తాండూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)
అధికారుల నిర్లక్ష్యం.. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతో పంట పొలాల్లోకి బ్యాక్‌వాటర్‌తో నిండి ఓ రైతు ఇబ్బందులపాలవుతున్నాడు. మంచిర్యాల జిల్లా తాండూర్ గ్రామపంచాయతీ పరిధి పోచమ్మ కుంట సమీపంలోని సర్వే నెంబర్ 400లో ఎండి దావూద్ అనే రైతుకు చెందిన మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిలో మామిడి, టేకు చెట్లు, మల్లెపూల తోటలు పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల వరుసగా కురిసిన వర్షాలతో పోచమ్మ కుంట బ్యాక్ వాటర్‌తో నిండిపోయింది. దీంతో వ్యవసాయానికి సాగు చేయకుండా, మామిడి తోట కాపు కాయక, మల్లె తోట పూల పంట రాక తీవ్రంగా నష్టపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. మూడు సంవత్సరాల క్రితం మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా పోచమ్మ కుంట చెరువు మత్తడిని సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకుండానే చెరువు గుత్తేదారు మత్తడిని పెంచడంతో చెరువు బ్యాక్ వాటర్ వ్యవసాయ భూమిలో నీరు నిలిచి వ్యవసాయం సాగు చేయకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి, సంబంధిత ఇరిగేషన్ అధికారుల దృష్టికి, ప్రజావాణిలో కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని అన్నారు. పోచమ్మ కుంట చెరువు మత్తడిని సామర్థ్యానికన్నా మించి ఎత్తు పెంచడంతో సమస్య వస్తుందని అన్నారు.

# కాంగ్రెస్, బీజేపీతోనే బీసీలకు అన్యాయం

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**కాగజ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్, బీజేపీ వైఖరీతోనే బీసీలకు పూర్తిగా అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణంలోన తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో 9పై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడంతో రాష్ట్రంలోని బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీతో కలిసి బీసీలకు మోసం చేశారని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ ఆరు నెలలుగా ఈ జీవోకు ఎందుకు ఆమోదం తెలుపలేదని ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్ మీద అక్రమ కేసులు పెట్టడానికి తెచ్చిన జీవోలు, రేవంత్‌రెడ్డి లాభం చేకూర్చే జీవోలు, కాళేశ్వరం కమిషన్‌కు సంబంధించి అన్ని అంశాలపై వెంటనే ఆమోదం ఎలా తెలిపారని ప్రశ్నించారు. బీసీలకు లాభం చేకూర్చే జీవోపై ఎందుకు ఆమోదం తెలుపలేదని చెప్పారు. తెలంగాణలో బీసీలంతా ఓట్లేసి గెలిపించిన 8 మంది బీజేపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీసీలకు న్యాయం చేసే బిల్లువిషయంలో ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకరావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అంతా తెలిసి కోర్టులో విచారణ జరుగుతుండగా, ఎన్నికల నోటిఫకేషన్ విడుదల చేయడం వెనుక రాజకీయ కుట్ర ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, సీనియర్ ఉద్యమ కారుడు కొంగ సత్యనారాయణ, సలీం, మినాజ్, గోలేం వెంకటేష్, షాకీర్, పోశం, అతియాబాను లహెంచు తదితరులు పాల్గొన్నారు.



### గాదిగూడ మండలంలో
## పర్యటించిన ఎంపీ నగేశ్

**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
గాదిగూడ మండలంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు నగేశ్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. యశ్వంత్, వెంకటేష్, చంద్రకాంత్ తదితరులున్నారు.

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**ఉట్నూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ కోర్టులో పనిచేస్తున్న న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయవాది బానోత్ జగన్ నాయక్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపి బెయిల్ విషయంలో పోలీసుల వైఖరిని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.బాపురెడ్డి పాల్గొన్నారు.


## ఘనంగా కాన్షీరాం వర్ధంతి



**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరాం వర్ధంతిని గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.ఎస్.పి జిల్లా ఇంచార్జి తుకారాం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్గించడంలో కాన్షీరాం కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కనక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### మిత్రుడి కుటుంబానికి
## ఆర్థిక సాయం అందజేత

**జన్నారం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని మురిమడుగుకు చెందిన లింగన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం అతని మిత్రులు చందాలు జమ చేసి రూ.18,000 ఆకుటుంబానికి అందించారు. మిత్రులు దుర్గం, వంశీ, శ్రీనివాస్, లక్ష్మణ్అందజేశారు. దాతలు ముందుకు వచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.



### తండ్రి ఉరివేసుకుని ఆత్మహత్య
## బాధతో కుమారుడు ఆత్మహత్యాయత్నం

**ఇచ్చోడ, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. తండ్రి మరణంతో మనస్తపానికి గురైన కుమారుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్లితే.. ఇచ్చోడ మండలం వర్తమన్నూరుకు చెందిన మేదరి విజయకుమార్(60) అదే మండలంలోని బోరిగామ గ్రామంలోని పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఉదయం పాఠశాలకు వెళ్తున్నానని చెప్పి ఆదిలాబాద్‌లోని తన ఇంటికి వచ్చి మెట్ల వద్ద ఉరేసుకున్నారు. సమాచారం అందుకున్న మావల సీఐ కె. స్వామి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కడుపు నొప్పి భరించలేక ఉరేసుకున్నట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడని తెలియగానే చిన్న కుమారుడు రాజు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బీసీల అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు



## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
బీసీల అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.9ను హైకోర్టులో సవాల్ చేస్తూ రెడ్డి జాగృతి సభ్యులు వేసిన కేసుపై బీసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గురువారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్ నార్ రమేష్ మాట్లాడుతూ బీసీల ఎదుగుదలను ఓర్చలేని వారు కుట్రలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఖబర్దార్ బీసీ రాజ్యాధికారాన్ని అడ్డుకోవడం ఎవరి వల్ల సాధ్యం కాదు అని హెచ్చరించారు. కేసు వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. రేపు జిల్లా కేంద్రంలో అన్ని బీసీ సంఘాల సమన్వయంతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వైరాగడే మారుతీ పటేల్, భోరడా ఉపసర్పంచ్ మొహర్లే తిరుపతి, బొట్టుపల్లి కమలాకర్, మందడే హనుమంతు, బోర్డ్ పటేల్ కొలె సదాశివ్, మొహర్లే శ్యామ్రావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన నేతలు

**దిలావర్‌పూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా సమన్వయకర్త రామ్ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాల్వ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ తో పాటు దిల్వార్పూర్ నర్సాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరి స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసీఆర్ కు మద్దతుగా నిలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుభాష్ రావు మారుగొండ రాము జీవన్ రెడ్డి కృష్ణారెడ్డి భూషణ్ రెడ్డి చిన్నారెడ్డి తదితరులు ఉన్నారు.





## సీజేపై దాడి అమానుషం

**జన్నారం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
సుప్రీంకోర్టులో సీజేపై దాడికి పాల్పడడం అమానుషమని అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు సిటీమల భరత్ కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ.. జడ్జిపైనే ఇలా అసభ్యకరంగా ప్రవర్తిస్తే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సంబంధిత న్యాయవాదిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బోర్లకుంట ప్రభుదాస్ మామిడిపల్లి ఇందయ్య దుమల రమేష్, అజ్మీర నందు నాయక్ మహేష్ లక్ష్మణ్ ప్రవీణ్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**కాసిపేట, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
కాసిపేట్ మండలం నాయకపు గూడ గ్రామ శివారులో గల సుద్ధ వాగు ఒడ్డుకు, ఒక గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో గురువారం లభ్యమైనట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతుడి వయసు సుమారు 40 సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతుడి కుడి చేతికి కడియాలు ఉన్నాయన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

**దిలావర్‌పూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బన్సపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. రైతు రవికి చెందిన గర్భంతో ఉన్న ఆవు మేతకు వెళ్ళి ట్రాన్స్‌ఫార్మర్ ఎర్తింగ్ వైర్లకు తగిలి చనిపోగా.. పశువైద్యాధికారి విజయ్‌కుమార్ పంచనామా నిర్వహించారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచు లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని గ్రామస్తులు మండిపడ్డారు.





## హక్కుల కోసం పోరాడిన వ్యక్తి ప్రహ్లాద్

**నిర్మల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి శ్రీ ప్రహ్లాద్ అని నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సంతాపదినాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థిస్తూస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో రెవెన్యూ ఆఫీసర్ లక్ష్మీ రాజు, మేనేజర్ అనూఫ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు దేవదాసు, ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ



**కుభీర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ బాకీ కార్డులను గ్రామస్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కిరణ్ కొమ్రేవార్, మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఖాళీ మాటలుగానే మిగిలిపోయాయని, ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ మాత్రమే కృషి చేస్తోందని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత



**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
అక్రమంగా తరలిస్తున్న కలప దుంగల అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. అటవీ శాఖ అధికారి ఎఫ్ఎస్ఓ వెంకటరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తిర్యాణీ మండలంలోని పంగిడి మాదారం నుంచి బెల్లంపల్లికి ఆటోలో అక్రమంగా కలప దుంగల తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆటో ఆపి తనిఖీ చేయగా 4 కలప దుంగలు లభ్యమయ్యాయి. వీటి విలువ సుమారు రూ.18000 ఉంటుందని చెప్పారు. కలప స్వాధీనం చేసుకుని ధర్మానాత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఎస్ఓ వెంకటరామ్ తెలిపారు.

## మద్యం తాగొద్దని మందలించినందుకు ఆత్మహత్య

**తాండూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పెద్దింటి ప్రభాకర్(64) అనే వ్యక్తి చెరువులో పడి మృతి చెందినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. అతిగా మద్యం తాగడానికి అలవాటు పడ్డ ప్రభాకర్‌ను కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్తాపానికి గురై గురువారం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య రాజేశ్వరి తో పాటు ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# రిజర్వేషన్‌ల పేరిట బీసీలను దగా చేసిన ప్రభుత్వం

### మంచిర్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్

**మంచిర్యాల, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
42 శాతం రిజర్వే షన్‌ల పేరిట స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని చెప్పిన రేవం త్‌రె డ్డి ప్రభ్వుం బీసీలను అవమానిస్తూ దగా చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మొదటి నుంచి మోసం చేస్తుందని, రిజర్వేషన్‌లపై హైకోర్టు స్టే విధించడంతో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర



బట్టబయలైం దన్నారు. బీసీలను కావాలనే అవమానించారని, ఎన్నికల్లో పోటీ చేసేందుకు కొండంత ఆశతో నామినేషన్ ప్రక్రియ ప్రారంభించుకున్న బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిందన్నారు. 42 శాతం రిజర్వేషన్‌లను ప్రకటించడం ఎందుకుని ఆశల పల్లకిలో బీసీలను ఎగరినిచ్చి చట్టపరంగా అభాసుపాలైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో రిజర్వేషన్‌లు అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. రిజర్వేషన్‌లను వారే ప్రక టించి వారే కేసులు వేశారని ఇలా ద్వంద వైఖరి అవలంభించడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌లు బీసీలకు అ మలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, వెంకటకృష్ణ, కృష్ణమూర్తి, శ్రీధర్, నాగేశ్వర్‌రావు, మల్లికార్జున్, రాకేష్, రమేష్ పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ



**లక్షెట్టిపేట, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధిగ్రస్తులకు గురువారం వెంకట్రావుపేటలో పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. మంచిర్యాల జిల్లా టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు బ్రోస్ బ్రౌజ్ ఎన్జీవో అనే స్వచ్ఛంద సంస్థ అందజేస్తున్న నిత్యావసర సరుకులతో కూడిన కిట్ లను ఎంపిక చేసిన లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులతో పాటు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్ వైజర్ సురేష్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్లు శోభ, మార్త, హెల్త్ అసిస్టెంట్లు గఫూర్, ఇసాక్ అహ్మద్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణే షీటీం ధ్యేయం


### సీపీ అంబర్ కిషోర్ ఝా




**మంచిర్యాల, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
మహిళల, బాలికల రక్షణే షీ టీం ధ్యేయమని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో రెండు షీఈం బృంధాలు పనిచేస్తున్నాయన్నారు. పాఠశాలలు, కా లేజీల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫోక్సో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, వరకట్న చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డ యల్ 100, ఈ సేఫ్ యాప్, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామ న్నారు. సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్‌లైన్ క్యూఆర్ కో డ్ వాట్సప్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. మహిళలు, బాలికల పై ఆన్‌లైన్‌లో అసభ్య పోస్టులు పెట్టిన వారిపై, సైబర్ నేరగాళ్లపై, సైబర్ షీ టీం సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర పరిస్థి తుల్లో 8712659386 లేదా 100కు డయల్ చేయాలన్నారు. సెప్టెంబర్‌లో మొ త్తం 65 ఫిర్యాదులు అందాయని, అందులో 59 కేసులను రెడ్ హ్యాండెడ్‌గా ప ట్టుకున్నామన్నారు. మహిళలు, విద్యార్థులు ప్రతీ ఒక్కరు భయ పడకుండా స మస్యలు తలెత్తినప్పుడు షీటీంను సంప్రదించాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచి వారికి న్యాయం చేస్తామని అన్నారు.

# 'కపాస్ కిసాన్' యాప్ మాకొద్దు

**బోథ్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
రైతు లు పండించిన పత్తి పంటలు అమ్ముకునేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన కపాస్ కిసాన్ యాప్‌ను జిల్లాలో పలువురు రైతులు వ్యతిరేకిస్తున్నారు. ఈ యాప్‌పై ఇప్పటి రైతుల్లో గందరగోళం నెలకొనగా తా జా, జిల్లాలోని సొనాల మండలం చింతల్ బోరి గ్రామ రైతులు సీసీఐ ద్వారా ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్‌ను బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు గురువారం వ్యవసాయ శాఖ అధికారికి రైతులు వినతిపత్రం అందించారు. ఈ యాప్ రైతుల పాలిట శాపంగా మారిందని రైతులు విమర్శించారు. ఈ యాప్ వినియోగంలో నిరక్షరాస్యులైన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ యాప్‌ను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ కపా స్ కిసాన్ యాప్‌ను బ్యాన్ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





### పలువురుపై దాడి చేసిన ఆవు

## బంధించిన గ్రామస్థులు

**ఇంద్రవెల్లి, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఓ ఆవు పలువురిపై దాడి చేసింది. గతంలో ఈ ఆవును పిచ్చికుక్క కరవడంతో రేబిస్ వ్యాధి బారిన పడింది. గురువారం ఉదయం ఆవు ఒక్కసారిగా పలువురిపై దాడి చేసి గాయపరిచింది. గాయపరిచిన వారిలో ఓ బాలుడు కూడా ఉన్నాడు. ఈ విషయం తెలిసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి సంజీవరావు, మాజీ సర్పంచి సంకట్రావ్లు పంచాయతీ సిబ్బందితో కలిసివెల్లి ఆ ఆవును తాళ్లతో బంధించారు. మండల కేంద్రంలో తిరుగుతూ 20 మందిపై దాడి చేసిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

## నీటి కుంటలో వ్యక్తి మృతదేహం లభ్యం



**నిర్మల్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ రూరల్ మండలం ముజ్గి చిట్యాల్ గ్రామాల మధ్య రోడ్డు పక్కన నీటి కుంటలో వ్యక్తి మృతదేహం లభ్యమైంది. దిలావర్పూర్ మండలం కాల్వ తాండ గ్రామానికి చెందిన మెగావత్ శ్రీనివాస్ ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపుతప్పి చెట్టును ఢీకొని నీటి కుంటలో పడిపోయాడు. గ్రామస్తులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై లింబాద్రి గురువారం తెలిపిన వివరాల ప్రకారం, మృతదేహాన్ని మెగావత్ శ్రీనివాస్‌గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

**దహెగాం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
దహెగాం మండలంలోని దిగిడే, రాంపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసగిస్తున్న సీఎం

## మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
స్థానిక ఎన్నికలపై నెలకొన్న సందిగ్ధతకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని, రాజకీయంగా లబ్ధి పొందాలన్న ఉద్దేశంతోనే సీఎం రిజర్వేషన్ ల పేరిట మభ్యపెడుతు, బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తున్నారని బీసీ సంక్షేమ శాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అన్నారు. గురువారం పార్టీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని హైకోర్టు జీఓ 9 పై ఇచ్చిన స్టే పై స్పందించారు. మ్యానిఫెస్టోలో పొందుపరిచే సమయంలోనే 42 శాతం రిజర్వేషన్ల పరిణామాల గురించి ముఖ్యమంత్రి కి పూర్తి అవగాహన ఉందని, రాజకీయంగా లబ్ధి పొందలన్న ఉద్దేశంతోనే బీసీలకు హామీలు ఇచ్చారని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలను అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేస్తున్నారే తప్ప బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సంపాదించడం పట్ల ఏనాడు చిత్తశుద్ధి కనిపించలేదు అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యా సం నర్సింగరావు, గంద్రత్ రమేష్, మార్శెట్టి గోవర్ధన్, సేవ్వ జగదీష్ దాసరి రమేష్, శ్రీనివాస్, రాజన్న, ధర్మపాల్, బట్టు సతీష్, లక్ష్మణ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్‌తోనే సుపరిపాలన : ఎమ్మెల్యే కోవ లక్ష్మీ



**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్‌తోనే సుపరిపాలన జరుగుతుందని ఎమ్మెల్యే కోవ లక్ష్మీ అన్నా రు. గురువారం తన నివాసంలో నియోజకవర్గ స్థాయి నాయకుడు చునార్కర్ వెంకటేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కోవ లక్ష్మి తన నివాసంలో ఆయనకు గులాబి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, కిష్టయ్య, ఆదె బాపూరావు, సాయికుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కోర్టు తీర్పుతో స్థానిక ఎన్నికలకు బ్రేక్

## తొలి రోజు ఎంపీటీసీ స్థానాలకు 8, జడ్పీటీసీ స్థానానికి ఒక నామినేషన్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికలకు వడివడిగా అడుగులు పడుతున్న వేళ హైకోర్టు తీర్పుతో ఎన్నికలకు బ్రేక్ పడింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై హైకోర్టు స్టే విధించింది. ఈ మేరకు గురువారం మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేయగా దీనికి తగట్టు జిల్లాలోని అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి విడత పరిషత్ ఎన్నికలకు సంబం?ధించి సర్వం సిద్ధం చేశారు. మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించగా తొలి రోజు ఎంపీటీసీ స్థానాలకు 8 నామినేషన్లు, జడ్పీటీసీ స్థానానికి 1 నామినేషన్ కూడా దాఖలు అయ్యాయి. జీవో నెం.9పై హైకోర్టు స్టే విధించడంతో ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిచి పోయింది.

**మొదటి విడతలో..**
జిల్లాలో 15 జడ్పీటీసీ, 127 ఎంపీటీసీ స్థానాలకు గానూ మొదటి విడతలో సిర్పూర్ నియోజకవర్గంలో 7 మండలాలతో పాటు ఆసిఫాబాద్ నియోజక వర్గంలోని రెబ్బెన మండలంను కలుపుకుని మొత్తం 8 మండలాల్లోని 8 జడ్పీటీసీ స్థానాలకు, 71 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మే రకు అధికారులు గురువారం ఉదయం 10.30 గంటల నుంచి ఆయా ఎంపీడీవో కార్యాల యాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియను ప్రారంభించింది. మొదటి రోజు 8 మండలాల పరిధిలో ఎంపీటీసీ స్థానాలకు 8, జడ్పీటీసీ స్థానానికి 1 నామినేషన్ దాఖలయ్యాయి. హైకోర్టు తీర్పుతో ప్రక్రియ ఎక్కడికక్కడే నిలిచి పోవాల్సి వచ్చింది. కాగా కొంత కాలంగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురు చూస్తున్న ఆశావవహులు హైకోర్టు తీర్పుతో అయోమయంలో పడ్డారు. ఎన్నికల బరిలో నిలిచేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్న



ఆశావాహులకు కోర్టు తీర్పుతో తాత్కాలికంగా మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. దీంతో మరికొన్ని రోజులు పోటీదారులపై అదనపు భారం పడే అవకాశం లేక పోలేదు.

**నామినేషన్లు దాఖలు...**
స్థానిక సంస్థల ఎన్నికలకు పలువురు నామినేషన్లల దాఖలు చేశారు. కాగజ్‌నగర్ మండలంలోని ఆయా మండలాల నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీలకు నామినేషన్లు దాఖాలు చేసేందుకు అభ్యర్థులు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. కాగజ్‌నగర్ భట్టుపల్లి ఎంపీటీసీ స్థానానికి ఒక నామినేషన్ మాత్రమే దాఖలైనట్టు ఎంపీడీవో వాసు తెలిపారు. సిర్పూర్(టి) మండలంలో మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. మండలంలోని డోర్‌పల్లి ఎంపీటీసీ స్థానికి గాను జాడె కోటేశ్వర్, జాడె గౌతమిలు తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. చింతలమానేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఎన్నికల్లో భాగంగా గురువారం ఎంపీటీసీ స్థానాలకు రెండు, జడ్పీటీసీ స్థానానికి ఒక నామినేషన్ దాఖలు అయినట్లు ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి తెలిపారు. నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి దీపక్ తివారి సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లాతో కలసి పరిశీలించి పలు సూచనలు చేశారు. కౌటాల మండలంలోని కౌటాల ఎంపీటీసీ స్థానికి మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలు అయినట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బట్టమేకల గట్టయ్య తన నామినేషన్‌ను దాఖలు చేశారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గిరిజన విద్యార్థి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ ఆశ్రమ బాలుర పాఠశాలలో చదువుతున్న మడవి యాదవరావు రాష్ట్ర స్థాయి యూ/19 బాలుర కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. మహబూబాబాద్ జిల్లాలో ఈనెల 10, 11వ తేదీల్లో జరగనున్న క్రీడల్లో పాల్గొననున్నాడు. మడావి యాదవరావును స్కూల్ ప్రధానోపాధ్యాయులు, పీడీ హీరబాయి, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్. రమాదేవి, డీవైఎస్ఓ హాఫిక్ హైమాద్, డీఐఈఓ రాందాస్, ఇంటర్మీడియట్ క్రీడల అధికారి బాబూరావు, గిరిజన క్రీడల అధికారి మడవి షేకు, కోచ్ కడతల రాకేష్ శుభాకాంక్షలు తెలిపారు.



## పులుల గణనపై అటవీ సిబ్బందికి శిక్షణ

**జన్నారం, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
జన్నారం అటవీ డివిజన్ కేంద్రంలో పులుల గణన సర్వేపై అటవీ సిబ్బందికి ఎఫ్‌డిఓ రామ్మోహన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. డివిజన్‌లోని సిబ్బందికి ఎఫ్‌డిఓతో పాటు ఫారెస్ట్ ఫీల్డ్ బయోలజిస్టు ఎల్లం శాఖాహార, మాంసాహార జంతువులను లెక్కించడంపై సూచనలు చేశారు. మూడు రోజులు మాంసాహార జంతువుల గణన ట్రయల్ రన్, మరో మూడు రోజులు ట్రాజెక్ట్ లైన్‌లో శాఖాహార జంతువుల సర్వే చేయాలని తెలి పారు. జంతువుల అడుగులు, మలం, వెంట్రుకలు, చెట్లపై పడిన గోర్ల ఆనవాళ్లు, నేరుగా చూడడం ద్వారా వన్యప్రాణులను లెక్కించాలని సూచించారు. ఈ సమావేశంలో రేంజ్ అధికారులు శ్రీధర చారి, సుష్మారావు, మమత, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్లకు గత 7 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడాన్ని ఖండిస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో బిసి సంక్షేమ శాఖ అధికారి శివకుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ వేతనాలు సకాలంలో రాకపోవడంతో వర్కర్లు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించి, ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు.





## మందకొడిగా దరఖాస్తులు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో నూతన మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 26 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించగా అక్టోబర్ 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 34 మంది దరఖాస్తులు చేసున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ గురువారం పేర్కొన్నారు. జిల్లాలోని 32 మద్యం దుకాణాల దరఖాస్తులకు ఈనెల 18వ తేదీ వరకు ప్రభుత్వం గడువు విధించిందని, డిసెంబరు 1వ తేదీ నుంచి నూతన మద్యం దుకాణాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. మద్యం షాపులకు టెండర్లు వేసేందుకు వ్యాపారులు పెద్దగా ఆసక్తి చూప డం లేదు. దంఖాస్తులు రెండు లక్షల నుండి 3 లక్షలకు పెంచడంతో వ్యాపారస్తులు కొంత వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**మద్యం టెండర్లు సజావుగా చేపట్టాలి..**
జిల్లాలో మద్యం టెండర్లు సజావుగా చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ రఘురామ్ అధికారులకు సూచించారు. నూతన మద్యం టెండర్ల ప్రక్రియలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అబ్కారీ శాఖ కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా మద్యం టెండర్లలో దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ నెల 18న దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ నేపథ్యంలో రెండో శనివారం(11న) దరఖాస్తులు స్వీకరించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ శాఖ అధికారి జ్యోతి కిరణ్, సిఐలు రవి, రమేష్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## సర్కార్ బడుల్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్

**భీమిని, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ అప్డేషన్ పెండింగ్ ఉన్న విద్యార్థుల కోసం గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అందులో భాగంగా ప్రతి మండలానికి ఓ ఆధార్ ఆపరేటర్‌ను నియమించగా భీమిని మండల కేంద్రానికి కామెర సురేందర్‌ను నియమించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఆధార్ అప్డేషన్ పూర్తి ఉచితంగా చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఆధార్ అప్డేట్ చేసే ప్రక్రియను ఎంఈఓ పరిశీలించారు.





# 'సూర్య46' క్రేజీ అప్‌డేట్..



ప్రముఖ హీరో, జాతీయ అవార్డు విజేత సూర్య తన 46వ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పేరు 'సూర్య46'గా అనౌన్స్ చేసారు. ఇది పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందుతుంది. ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. అయితే లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే, ఈ సినిమాకు సంబంధించిన తాజా షెడ్యూల్ బెలారస్ అనే ఈస్ట్ యూరప్ దేశంలో జరుగుతోంది. అక్కడ అందమైన లొకేషన్స్‌లో ఒక యాక్షన్ సీన్‌తో పాటు, ఒక పాటను కూడా చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. సూర్యపై తీస్తున్న ఈ యాక్షన్ ఎపిసోడ్ ని స్పెషల్‌గా ప్లాన్ చేశారు.ఈ సినిమాలో సూర్య సరసన మలయాళ యువ నటి మమితా బైజు లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఆమెకు ఈ సినిమా తమిళంతో పాటు టాలీవుడ్‌లో కూడా మంచి బ్రేక్ కానుంది. ఇక ఈ చిత్రంలో సీనియర్ నటీమణులు రవీనా టండన్, రాధికా శరత్ కుమార్, యువ నటి భవాని శ్రీ కూడా ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాతలు నాగ వంశీ, సాయి సౌజన్య సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాశ్ కుమార్ అందిస్తున్నారు. ఆయన ఇప్పటికే చాలా హిట్ ఆల్బమ్‌లు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు కూడా మంచి సంగీతం అందించనున్నారు.మొత్తానికి, సూర్య46 సినిమా బిజీ బిజీగా షూటింగ్ జరుగుకుంటోంది. కథ, నటీనటులు, లొకేషన్లు అన్నీ చూస్తే... ఇది టాలీవుడ్‌లో సూర్యకి మంచి డెబ్యూ అవుతుంది అనే ఆశలు క్రియేట్ అవుతున్నాయి. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ రివీల్ చేసే అవకాశముంది. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా, భారీ తారాగణంతో వస్తున్న 'సూర్య46' సినిమా త్వరలో తెలుగు ప్రేక్షకులను అలరించనుంది.

# జోరు పెంచిన సమంత..

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సమంత, హీరోయిన్ గా నటించడమే కాకుండా లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో కూడా అందరినీ ఆకట్టుకుంటున్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తున్న సమంత, పర్సనల్ రీజన్స్ వల్ల గత కొంతకాలంగా సైలెంట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఇండస్ట్రీలో కంబ్యాక్ ఇవ్వాలని వరుస సినిమాలకు, వెబ్‌సిరీస్‌లకు సైన్ చేస్తున్నారు సమంత. అయితే సమంత కేవలం నటిగానే కాకుండా ఎంట్రప్రెన్యూర్ గా కూడా రాణిస్తున్నారు. ఆల్రెడీ సాకి, ఓ పెర్ఫ్యూమ్ లైన్ మరియు ఏకాం లాంటి స్కూల్ బ్రాండ్స్ కు ఓనర్ అయిన సమంత ఇప్పుడు తాజాగా బ్రాండ్ అంబాసిడర్ గా బాధ్యతలు చేపట్టారు. ప్రముఖ ఆభరణాల సంస్థ జోయాలుక్కాస్ తాజాగా తమ ప్రచారకర్తగా సమంతను నియమించింది. ఇంటర్నేషనల్ మార్కెట్ లో తమ డిజైన్లు, ఆభరణాల నైపుణ్యాన్ని సమంత తనదైన శైలిలో పరిచయం చేస్తారని సంస్థ చైర్మన్ జాయ్ ఆలుక్కాస్ అన్నారు. నేటి మహిళల ఆత్మవిశ్వాసం, శైలి, ప్రత్యేక గుర్తింపును సమంత ప్రతిబింబించనున్నారని, ఆమె జోయాలుక్కాస్ ఫ్యామిలీలో భాగమవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు.కాగా జోయాలుక్కాస్ కు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న సమంత, ఆభరణాలు ఎప్పుడూ వ్యక్తిగత శైలిని తెలియచేసే మార్గంగా తాను భావిస్తానని, ప్రతీ జ్యుయలరీ వెనుక ఎన్నో ఎమోషన్స్, సెలబ్రేషన్స్ తో లాంటివి జోయాలుక్కాస్ లో ఉన్నాయని, అందానికి ప్రాధాన్యతనిచ్చే ప్రతీ మహిళను ఆత్మవిశ్వాసంతో ప్రకాశించేలా ప్రోత్సహించే బ్రాండ్ తో కలిసి వర్క్ చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.సమంతకు ఫ్యాషన్, లగ్జరీలో మంచి పట్టు ఉండగా, దాన్ని మరింత పెంచుకోవడంలో ఇది సహాయపడుతుంది. ఇదిలా ఉంటే ఈ సంస్థకు బాలీవుడ్ నటి కాజోల్ ఇప్పటికే బ్రాండ్ అంబాసిడర్ గా ఉండగా, ఇకపై సమంత కూడా కాజోల్ తో పాటూ ప్రచారకర్తగా వ్యవహరించనున్నారు. గత కొన్నాళ్లుగా కెరీర్ విషయంలో స్లో గా ఉన్న సమంత ఇకపై స్పీడప్ చేసి బిజీగా మారాలని ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే సమంత రీసెంట్ గా కోలీవుడ్ లో ఓ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. మొత్తానికి సమంత కెరీర్ లో జోష్ పెంచారనే చెప్పాలి.




# సింగపూర్ క్రైమ్ లో ఇరుక్కున్న మహానటి

నేను శైలజ సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన కీర్తి సురేష్ ను చూసి చాలా సైలెంట్ అనుకున్నారు. కానీ తర్వాత్తర్వాత ఆమె అల్లరి, ఎంత యాక్టివ్ గా ఉంటారో తెలిసింది. మహానటి సినిమాతో నేషనల్ అవార్డును అందుకున్న కీర్తి సురేష్ తెలుగు, తమిళ, మలయాళ సినిమాల్లో నటిస్తూ గత దశాబ్ద కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన ప్రియుడు ఆంటోనీని పెళ్లి చేసుకున్న కీర్తి, రీసెంట్ గా బాలీవుడ్ లోకి కూడా ఎంట్రీ ఇచ్చారు.బాలీవుడ్ కు వెళ్లకముందు గ్లామర్ రోల్స్ కు దూరంగా ఉన్న కీర్తి, హిందీ చిత్ర పరిశ్రమలోకి వెళ్లాక గ్లామర్ యాంగిల్ ను బయటపెట్టి, పెళ్లి తర్వాత కూడా ట్రెండీ కాస్ట్యూమ్స్ లో రచ్చ చేస్తోంది. అయితే కీర్తి తాజాగా జగపతి బాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము నిశ్చయమ్మురా టాక్ షో లో పాల్గొనగా, ఆ ఎపిసోడ్ కు సంబంధించిన ప్రోమో రిలీజైంది. ప్రోమో చూస్తుంటే జగపతి బాబు, కీర్తి నుంచి చాలా విషయాలనే రాబట్టినట్టు తెలుస్తోంది.మహానటి బయోపిక్ లో నటించావు, ఇప్పుడు నీ బయోపిక్ సినిమాకు వద్దామని జగపతి బాబు అనగానే అయ్యో చాలా బయటపడిపోతాయని షాకయ్యారు కీర్తి. బయట నువ్వు పెద్ద మహానటివి అని జగపతి బాబు అంటే మీకు మాత్రం మహా నాటీ అంటూ సరదాగా చెప్పారు కీర్తి. చిన్నప్పుడు పాకెట్ మనీ ఇచ్చేవాళ్లా? దొంగతనం చేసేదానివా అని అడగ్గా, పాకెట్ మనీ దొంగతనం చేస్తే వచ్చే సంతోషమే వేరని చెప్పిన కీర్తి, సింగపూర్ లో ఏదో క్రైమ్ లో ఇరుక్కున్న విషయాన్ని జగపతి బాబు బయటపెట్టారు.నీకు బాషా ఫ్లాష్ బ్యాక్ ఉందట కదా? పోలీస్ స్టేషన్ వరకు వెళ్లొచ్చావ్ అని అడిగితే చాలా సార్లు వెళ్లాను అని నవ్వుతూ బదులిచ్చారు కీర్తి. ఇంత హ్యాండ్సమ్ గా ఎలా ఉన్నారని కీర్తి జగపతి బాబుని అడగ్గా ఇంతటి ఇన్స్పిరేషన్ ఎదురుగా ఉంది కదా అని జగపతి బాబు కొంటెగా సమాధానమిచ్చారు. కీర్తి చిన్నప్పుడు డిస్ట్రిక్ట్ లెవెల్ క్రికెట్ ప్లేయర్ అనే విషయాన్ని బయటపెట్టిన జగ్గూ భాయ్, క్రికెట్ ఆడుతూ సిక్స్ కొడితే ఆంటోనీ క్యాచ్ పట్టుకున్నాడా అని సరదాగా అంటే, తనను క్యాచ్ పట్టుకున్నాడంటూ కీర్తి బదులిచ్చారు. అయితే ఇన్ని చేసిన అమ్మాయిని ఆంటోనీ ఎలా ప్రేమించాడు అని అడిగితే తన తెలివితో అని సమధానమిచ్చారు కీర్తి. ఇదే ఎపిసోడ్ లో నెగిటివ్ రోల్ ఆఫర్ వస్తే చేస్తావా అని అడిగితే తప్పకుండా చేస్తానని బేస్ వాయిస్ తో చెప్తూ, నెగిటివ్ రోల్ కదా అలానే మాట్లాడాలని చెప్పారు కీర్తి. టాలీవుడ్ లో జెంటిల్‌మ్యాన్ ట్యాగ్ ఎవరికిస్తావని అడిగితే వెంటనే జగపతి బాబు పేరు చెప్పడంతో అందరూ బిస్కట్స్ వేస్తే ఈమె మాత్రం ఏకంగా దోశలు వేస్తుందని జగపతి బాబు అన్నారు. కీర్తి పార్టిసిపేట్ చేసిన ప్రోమోనే ఈ రేంజ్ లో ఉండి, ఇన్ని విషయాలను బయటపెడితే ఇక ఫుల్ ఎపిసోడ్ లో ఎన్ని విషయాలు ప్రస్తావించారో తెలుసుకోవడానికి ఆడియన్స్ వెయిట్ చేస్తున్నారు.



# బాహుబలి: ది ఎపిక్ టికెట్ రేట్ల హైక్ ఉంటుందా..?

ఇటీవల కాలంలో సినిమాల టికెట్ ధరలు భారీగా పెరగడం ప్రేక్షకులకు తలనొప్పిగా మారింది. చిన్నా, పెద్దా సినిమాలన్నీ హై టికెట్ రేట్లతో విడుదల అవుతున్నాయి. దీనివల్ల మల్టీప్లెక్స్‌లలో సినిమా చూడాలంటే ప్రేక్షకులపై అదనపు భారం పడుతోంది. ఈ టికెట్ ధరల పెంపు ట్రెండ్‌కు మొదలు పెట్టింది రాజమౌళి సినిమాల నుంచే. భారీ బడ్జెట్, గ్రాండ్ విజువల్స్ ఉన్న ఆయన సినిమాలకి పెరిగిన టికెట్ ధరలు ప్రేక్షకులు అంగీకరించారు. అయితే, ఆ తర్వాత చాలా మంది నిర్మాతలు అదే ట్రెండ్ ఫాలో కావడం మొదలుపెట్టారు. కానీ వాళ్ల సినిమాలు ఆ స్థాయి అనిపించకపోవడంతో, ప్రేక్షకులు అసహనం వ్యక్తం చేశారు.ప్రస్తుతం రాజమౌళి, మహేశ్ బాబుతో కలిసి పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్‌ను రూపొందిస్తున్నారు. ఈ సినిమా 2027 మార్చిలో విడుదల కాబోతోంది. కానీ అంతకంటే ముందు, ఆయన మరో స్పెషల్ వెర్షన్‌ను తెస్తున్నారు. అదే బాహుబలి: ది ఎపిక్. ఇది 'బాహుబలి - ది బిగినింగ్', 'బాహుబలి - ది కంక్లూజన్' రెండింటినీ కలిపి తయారు చేసిన కొత్త ఎడిషన్. దీనిని అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ కొత్త వెర్షన్‌లో పాత సీన్లు, కొన్ని కొత్త సీన్లు, రీఎడిటెడ్ క్లైమాక్స్ వంటివి ఉండే అవకాశముంది. దీనిని అత్యాధునిక టెక్నాలజీతో మళ్లీ రీమాస్టర్ చేసి, IMAX, Dolby Cinema, 4DX, DBox, EpiQ వంటి లార్జ్‌స్క్రీన్ ఫార్మాట్లలో విడుదల చేయనున్నారు.ఇలా గ్రాండ్ రిలీజ్ అవుతుండడంతో, మళ్లీ టికెట్ ధరలు పెరుగుతాయని అందరూ అనుకున్నారు. అయితే తాజాగా ఫిల్మ్ యూనిట్ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం, ఈసారి ఎటువంటి టికెట్ రేట్ పెంపు ఉండదని స్పష్టం చేశారు. ఇండియాలోనే కాదు, విదేశాల్లో కూడా రెగ్యులర్ రేట్లకే ఈ సినిమా విడుదల కానుంది. తెలుగు సినిమాలకు ఎక్కువగా ఛార్జ్ చేసే దేశాల్లో కూడా ఇదే పాలసీ ఉండబోతోందట.ప్రభాస్, రానా, అనుష్క, తమన్నా కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మాతలుగా వ్యవహరించారు.బాహుబలి: ది ఎపిక్ ఒక వన్‌షాట్ సినిమాగా, పాత జ్ఞాపకాలను తిరిగి మళ్లీ తెరపై చూపనుంది అది కూడా అధునాతన విజువల్ ఫార్మాట్లలో, కానీ సాధారణ టికెట్ ధరలతో! ఇంత గ్రాండ్ విజువల్ అనుభూతిని, రెగ్యులర్ ధరకే చూడటం అంటే ఇది ప్రేక్షకుల కోసం రాజమౌళి ఇచ్చిన గిఫ్ట్ లాంటిదే అని చెప్పొచ్చు!




■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

■ అబ్బ కొడ్కా.. ఎంత పనాయె..?! ■ పెట్టినయ్ పోయినట్టేనా..? ■ ఊరించి ఉసూరుమనిపించె.. ■ స్థానిక పోరు ఇప్పట్లో లేనట్టే..
■ కోర్టు తీర్పుతో అంతా తుస్ ■ ఆశావహుల నిరాశ.. ■ 'లోకల్'లో సర్కార్ చిత్తశుద్ధిపై ఆగ్రహం.. ■ ఇప్పటికే గాడి తప్పిన పాలన..
■ నోటిఫికేషన్ రోజే స్టేపై భిన్నాభిప్రాయాలు ■ తదుపరిత విచారణ 6వారాలకు వాయిదా ■ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ప్రభుత్వం
■ ప్రభుత్వ తీరుపై దుమ్మెత్తి పోస్తున్న ప్రతిపక్షాలు.. ■ ఆందోళనకు దిగిన బీసీ సంఘాలు ■ నేడు బంద్‌కు పిలుపు

# స్థానిక ఎన్నికలకు హైకోర్టు బ్రేక్

"కొండంత రాగం తీసి.... అదేదో పాట పాడినట్టాయే. ఏమిటిక చ్చినట్టు.., ఎందుకచ్చినట్టు. నిమ్మలంగా తిన్నట్టు కాదాయె., నిమ్మలంగా తాగినట్టు కాదాయె. ఇప్పటికే పుట్టెడప్పుల్లో సత్తాంటే మొన్నటికిమొన్న మళ్లా ఎలచ్చన్లు వచ్చెనని, పెట్టకపోతే మల్లెక్కడ ఎన్కవడిపోతమో అని మల్లిన్ని తలుగవెక్తిమి. రిజ ర్వేషన్ అని... కోర్టని... జనాభా లెక్కలని.... అదని, ఇదని ఏదేదో చెప్పి ఆఖరుకు ఆగమాగం అయిపాయె. ఇప్పటికే అయిన ఆల్సెం.. అయ్యే... ఇదేదో తేలేదాకా ఆగితే పోయేదేముండె.." ఇది స్థానిక ఆశావహుల గోడు.... కాదు కాదు.. ఒక రకమైన ఆర్తనాదమే అని చెప్పాలి. రాష్ట్ర చరిత్రలో లిఖించుకో దగ్గదా అన్నట్టుగా ఒకే రోజు నోటిఫికేషన్, అదే రోజు స్టే అంటే స్టే అంతటి చరిత్ర మరే సర్కార్ పీరియడ్‌లో ఉండదేమో అని నిట్టూర్పు విడుస్తున్న దయనీయం. మొత్తానికి నాలుగు వారాల వాయిదా ముచ్చట తెల్వగానే ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్.. అన్నట్టుగా భుజాలు తడుముకుని బతుకుదెరువు పనిలోకి దిగారు అంతా.


రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి షాక్ తగిలింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో నెంబర్‌పై హైకోర్టు స్టే విధించింది. ఈ జీవో ఆధారంగా స్థానిక ఎన్నికల నోటిఫి కేషన్ ఇవ్వడంతో ఎన్నికల ప్రక్రియ ఆగిపోయింది. 4 వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తరువాత రిప్లైలు దాఖలు చేసేందుకు పిటీషనర్లకు మరో రెండు వారాల సమయాన్ని ధర్మాసనం ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగిన విషయం తెలిసిందే. హైకోర్టు స్టేతో ఎన్నికల ప్రక్రియ ఆరు వారాల పాటు నిలిచిపోనుంది. అంటే మరో నెలన్నర రోజుల వరకు స్థానికం ఊసే లేదన్నమాట.

## ఏజీ వాదనలు ఇలా..

ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మోహియుద్దీన్‌తో ధర్మాసనం విచారించింది. హైకోర్టులో తొలిరోజు విచారణకు కొనసాగింపుగా రెండోరోజు విచారణ వాడివేడీగా సాగింది. న్యాయస్థానంలో విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. బీసీ కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని, స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిం దని ఆయన అన్నారు. ఇంటింటికెళ్లి సర్వే చేశారని, ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో బీసీ జనాభా 57.6 శాతం ఉన్నట్లుగా తేలిందన్న ఆయన 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు న్యాయస్థానానికి వివరించారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే అసెంబ్లీ తీర్మానం చేసిందని సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు.

## వాదనలు ఇలా..

పంచాయతీ రాజ్ చట్టంలో 285-ఏ సెక్షన్ను సవరించే బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపి ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం దానిని అధికారికంగా నోటిఫై చేసి, 42% బీసీ కోటాను అమలు చేసి ఉండేద న్నారు. ప్రస్తుతం బిల్లు గవర్నర్ దగ్గర ఆమోదానికి ఉంది, కానీ ఆమోదం లేకున్నా ప్రభుత్వం జీవో (గవర్నమెంట్ ఆర్డర్ నెం. 9 ద్వారా కోటాను



స్టే ఇచ్చిన హైకోర్టు..

రెండు రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న హైకోర్టు ధ ర్మాసనం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్ దాఖలుకు ప్రభు త్వానికి 4 వారాల గడువిచ్చిన హైకోర్టు ప్రభుత్వ కౌంటర్ తర్వాత పిటిషనర్లకు రెండు వారాల గడువిచ్చింది. బీసీ రిజర్వే షన్లపై తదుపరి విచారణ ఆరు వారాలకు వాయిదా వేసింది.

ప్రకటించిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం, గవర్నర్‌కు బిల్లు అందిన తేదీ నుంచి నెల (కొన్ని సందర్భాల్లో 3నెలలు) గడువులో ఆమోదం తెలుపకపోతే అది స్వయంచాలకంగా చట్టంగా (డీమ్డ్‌పాస్ట్) పరిగణించాల్సి ఉంటుందన్నారు. తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఇలాంటి పద్ధతి అమలులో ఉందని, తెలంగాణలో కూడా ఇది వర్తిస్తుందని ఏజీ వాదించారు. ఈ బిల్లు ఇంకా ఆ కాలపరిమితి లోపల ఉంది కాబట్టి, ఆమోదం లేకున్నా చట్టబద్ధమేనని వివరించారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ వెలువడిందన్న ఏజీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నోటిఫికేషన్ వెలువడిన తర్వాత న్యాయస్థానాల జోక్యం ఉండదని వాదించారు.

## ఎక్కడ సీలింగ్ లేదు..

మరో న్యాయవాది రవివర్మ హైకోర్టులో తన వాదనలు వినిపిస్తూ రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50 శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నా మని తెలిపారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్ గానే ఉందని వివరించారు.

## ఇప్పట్లో కష్టమే..

హైకోర్టు స్టే విధించడంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం లేదని ఎంబీసీల తరఫున వాదించిన న్యాయవాది సుదర్శన్ అన్నారు. హైకోర్టు స్టేతో ఆరు వారాల పాటు ఎన్నికల ప్రక్రియ నిలిచిపో తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించడాన్ని తాము సమర్థించామని అయితే ఎంబీసీలకు న్యాయం కోసం వర్గీకరణ కావాలని వాదించినట్లుగా సుదర్శన్ తెలిపారు. అయితే హైకోర్టు నిర్ణయంపై బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు స్పందించారు. ఉన్నత న్యాయస్థానం ఇవ్వకుండా ఉండేందుకు ఎంతో ప్రయత్నించామని వాకిటి శ్రీహరి అన్నారు. హైకోర్టు స్టే నిర్ణయంతో బీసీల శే నోటివద్ద ముద్ద లాగేసినట్లు అయ్యిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని వివరించారు. హైకోర్టు కాపీ వచ్చాక సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సుప్రీంకోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇక హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు.



## హైకోర్టు ఉత్తర్వులు పాటిస్తాం
### రాష్ట్ర ఎన్నికల సంఘం

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా స్పందించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 9 అమలుపై, గురువారం విడుదలైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్లపై హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను పాటిస్తామని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యదర్శి గురువారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. తెలంగాణ హైకోర్టు నుంచి ఆర్డర్ కాపీ అందిన వెంటనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయాన్ని ప్రకటించింది.

## ఆశావహుల్లో నిరాశ..

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ముఖ్యంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల నుంచి పోటీ చేయాలని ఆశించిన నాయకులు, కార్యక ర్తలు హైకోర్టు తీర్పుతో డీలా పడిపోయారు. గురువారం ఉదయం మొదటి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. నామినేషన్లు దాఖలు చేయడానికి అంతా సిద్ధం కాగా.. మధ్యాహ్నం వచ్చిన కోర్టు స్టేతో షాక్‌కు గురయ్యారు. పల్లె వాతావరణం ఎన్నికల హడావుడి నుంచి నిశ్శబ్దంగా మారిపోయింది. ఆశావహులు ఇప్పటికే ఖర్చు పెట్టగా.. ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం తదుపరి ఎలాంటి న్యాయ పోరాటం చేస్తుందోననే ఉత్కంఠ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో నెలకొంది.



## రేపు బంద్.. పిలుపునించిన బీసీ సంఘాలు

హైకోర్టు నిర్ణయాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. తమకు అన్యాయం జరిగిందని, బీసీలకు స్థానిక సంస్థల్లో పదవులు వస్తుంటే కొందరు ఓర్వలేక అడ్డు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు.





# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

## సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**జైనూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. గురువారం కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జె క్టుల వారీగా విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. విధులలో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనఖీ చేసిన పిఓ**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పిఓ తనఖీ చేసారు. వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా వృత్తి విద్యా శిక్షణ

## సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



**ఉట్నూర్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు ఆధునిక సాంకేతిక వృత్తి విద్య కోర్సులలో శిక్షణ ఇస్తుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం ఐ.టి.డి.ఏ. ఉట్నూర్ పరిధిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించి కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా యువతకు సాంకేతిక శిక్షణను అందించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి వృత్తి విద్య కోర్సులను అందిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్ కు సూచించారు. నిర్మాణ, ఎలక్ట్రికల్ పనులు, పరికరాల స్థాపన, రోడ్డు, గ్రావెల్ ఇతర పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యూజ్ కేస్ చాలెంజ్‌లో ఆదిలాబాద్ జిల్లాకు జాతీయ పురస్కారాలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**



నీతి ఆయోగ్ యూజ్ కేస్ చాలెంజ్‌లో ఆదిలాబాద్‌కు బహుళ జాతీయ పురస్కారాలు అందుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం తెలిపారు. జిల్లా మరోసారి తెలంగాణకు గౌరవాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. విద్య, సామాజిక అభివృద్ధి, ఆరోగ్యం, పోషణ వంటి విభాగాల్లో పురస్కారాలతో పాటు రూ. 3లక్షల బహుమతి లభించినట్లు పేర్కొన్నారు.

# గాంధీజీకి నివాళులు అర్పించిన ఎంపీ వంశీ

**మంచిర్యాల, అక్టోబర్ 9 (ప్రభాత సమాచారం)**

ఎంపీ గడ్డం వంశీ కృష్ణ న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో గురువారం గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. గాంధీ అహింస, సత్య సిద్ధాంతాలు ప్రపంచానికి మార్గదర్శకాలు అన్నారు. భారతదేశ ప్రతినిధిగా హాజరవడం గర్వకారణమన్నారు. భారతీయులు, ప్రవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

